



**రిజర్వేషన్ సాధనకు ఉద్యమిస్తూనే ఉంటాం**
**- అడ్డుకోవడం ఎవరి తరం కాదు**
**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ**


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2   సంచిక -2   మంగళవారం 25 ఫిబ్రవరి 2025   ఎడిటర్ : బిర్రు కరుణాకర్   పేజిలు -5   వెల - 5/-   01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు...

### షెడ్యూల్ విడుదల

**ఏపీ తెలంగాణల్లో వచ్చే నెలలో ఖాళీ కానున్న 10 ఎమ్మెల్సీ స్థానాలు**

**ఏపీలో 5, తెలంగాణలో 5 స్థానాలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల**

**మార్చి 20న ఎన్నికలు... అదే రోజున లెక్కింపు**




2లో

# బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు

**ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ మద్దతు కోరుతోందని ఆరోపణ**

**అమెరికా పారిపోయిన వారిని ఎందుకు రప్పించడం లేదని నిలదీత**

### ఈ-కార్ రేసింగ్‌లో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?: బీజేపీపై రేవంత్ రెడ్డి ఆగ్రహం

నిజామాబాద్,ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):
ఈ-కార్ రేసింగ్ కేసులో ఈడీ అధికారులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్‌లో పట్టభద్రులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ ఎందుకు దూరంగా ఉందో చెప్పాలని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును అడ్డుపెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ... బీఆర్ఎస్ మద్దతు తీసుకుంటోందని విమర్శించారు. మిగతా2లో...



# రెస్క్యూ కోసం 'ర్యాట్ మైనర్స్'

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు.**

**డ్రోన్లు, ఎండోస్కోపిక్ కెమెరాలు, తో సొరంగంలోకి వెళ్లిన రెస్క్యూ సిబ్బంది**

**సొరంగంలో నిలిచిన బురద, నీళ్లను తొలగించే ప్రయత్నం**

**ఢిల్లీ నుండి వచ్చిన ర్యాట్ మైనర్స్**





ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈరోజు మధ్యాహ్నం డ్రోన్లు, ఎండోస్కోపిక్ కెమెరాలు, వాకీటాకీ వంటి సిగ్నల్ పరికరాలతో సహాయక సిబ్బంది సొరంగం లోనికి వెళ్లింది. సొరంగంలో సుమారు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయింది. బురదతో పాటు నీళ్లు నిలిచి ఉండటంతో బృందాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయి.
మిగతాది 2లో...

# భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

**వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశం**

**ప్రపంచ బ్యాంక్ వ్యాఖ్యలను గుర్తు చేసిన ప్రధాని**

**గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ**



భోపాల్,ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):
భారత్ మాటలకే పరిమితం కావడం లేదని, చేతల్లోను చూపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. భారత్ ఆర్థికరంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని ప్రపంచ బ్యాంకు చెప్పిందని గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోమిగతాది 2లో...

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

### ఒక పక్క ప్రమాదం జరిగితే...

### ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ : కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):
ఒందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. మిగతా2లో...



## 14నెలల మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు

### సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

**మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు**

**రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి**

**ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష**

**ఇదంతా వదిలి ఎమ్మెల్సీ**

**ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు**



2లో

# జర్నలిస్టు వార్త కథనానికి స్పందన

**-పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎంపీపీఎస్**





చిన్నారి "రచన"కు రక్షకులెవరు....?
-అనతి కాలంలోనే అమ్మానాన్న మృతి -దయార్థ హృదయులు దయచూపాలని వేడుకోలు

రాయపర్తి/ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త):నాడు భవిష్యత్తుకు భరోసాగా నిలవాల్సిన నాన్న.... నేడు నవ మాసాలు మోసి కానీ పెంచుతున్న అమ్మ అకాల మరణంతో ఆ చిన్నారి అనాధగా మారింది.
అనతి కాలంలోనే అమ్మానాన్నలు మృత్యు దేవత కౌగిలికి చేరడంతో తన భవిష్యత్తుకు దరిచూపే వారెవరు అంటూ ఆ చిన్నారి రోదిస్తున్న తీరు చూపరూలను సైతం కన్నీరు పెట్టిస్తున్నది. దారిద్ర్య దేవతకు నిలయంగా ఉన్న తమ కుటుంబం పైనే భగవంతుడు కక్ష కట్టాడు ఎందుకు అంటూ ఆ అనాధ బాలిక చేస్తున్న ఆర్తనాదాలు ప్రతి ఒక్కరి హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక-రాజు దంపతులకు ఒక కూతురు రచన ఉంది. రాజు టెంట్ హౌస్ లో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగించేవాడు. కుటుంబ యజమాని అయిన రాజు గత మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యానికి గురై అకాల మరణం చెందగా ఆ కుటుంబం పెద్ద దిక్కున్ను కోల్పోయింది. రాజు అకాల మరణంతో భార్య బిడ్డలు రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో రాజు భార్య రేణుక కూలి నాలి చేసుకుంటూ కూతురు రచనను పోషించుకుంటున్నది. ఇలా జీవనం కొనసాగుతున్న నేపథ్యంలో రేణుక జీవితంలోకి మహమ్మారి రోగం టీబీ (క్షయ) వ్యాధి సోకింది. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన రేణుక టీబి తో బాధపడుతూ ఉండేది. వ్యాధి నయం చేయించు కోవడానికి డబ్బులు లేక వ్యాధితో పోరాటం చేస్తూ బుధవారం మృతి చెందగా చిన్నారి రచన అనాధగా మారింది. అమ్మ నాన్నలు మృతి చెంది అనాధగా మారిన చిన్నారిని రచనను దాతలు ఆదుకోవాలని కొత్త రాయపర్తి కాలనీవాసులు వేడుకుంటున్నారు. దయార్థ హృదయులు దయ చూపి అమ్మ నాన్నల మృతితో అనాధగా మారిన రచనకు అండగా నిలవాలని కోరుతున్నారు.
**సహాయం చేయాలనుకునే దాతలు 9550876346,9618910215** ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని కోరుకుంటున్నారు.

**చిన్నారి రచనకు రక్షకులెవరు శీర్షికన ప్రచురించిన కథనం**




**రాయపర్తి/ఫిబ్రవరి24 (జర్నలిస్ట్ వార్త):**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.రేణుక భర్త రాజు మూడేళ్ల క్రితం తాగుడుకు బానిసై మరణించడంతో వారి కూతురు రచన అనాధగా మిగిలింది.చిన్నారి రచనకు రక్షకులు ఎవరు అనే కథనం బుధవారం మేజర్ న్యూస్ జర్నలిస్ట్ వార్త పత్రికలో ప్రచురితమవగా దాతలు స్పందించారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు స్వాతి,శ్రీదేవి, లక్ష్మి,సహిస్త తఫీమ్,మురళీ, వివేక్,నరేష్, రాజేంద్ర ప్రసాద్, ఏవిఆర్ చార్యులు,యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# భారత్ మాటలే కాదు..చేతల్లో చూపిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
జరుగుతోన్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సోమవారం మాట్లాడిన ఆయన.. సదస్సులో పాల్గొన్న వారికి క్షమాపణలు తెలియజేశారు. తాను ఆలస్యంగా రావడానికి గల కారణాన్ని చెప్పారు. 10,12 తరగతి విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఈ పరీక్ష ప్రారంభమయ్యే సమయం.. నేను రాజ్‌భవన్ నుంచి బయల్దేరే సమయం ఒకటే. అప్పుడు నేను వస్తే భద్రతా కారణాల దృష్ట్యా ట్రాఫిక్ జామ్ కావొచ్చు. దాంతో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉంది. అందుకే వారంతా పరీక్షా కేంద్రాలకు వెళ్లిన తర్వాత రాజ్‌భవన్ నుంచి బయల్దేరాలనుకున్నాను. దాంతో 15-20 నిమిషాలు ఆలస్యమైంది. ఇక్కడ మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నానని మోదీ మాట్లాడారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని మోదీ అన్నారు. జనాభాపరంగా మధ్యప్రదేశ్ ఐదో అతిపెద్ద రాష్ట్రం. వ్యవసాయం, ఖనిజాల పరంగా ముందువరుసలో ఉంది. రెండు దశాబ్దాలుగా ఈ రాష్ట్రంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇక్కడ భాజపా నేతృత్వంలోని ప్రభుత్వం సుపరిపాలనపై దృష్టిసారించింది. 20 సంవత్సరాలకు ముందు ఇక్కడికి రావాలంటే పెట్టుబడిదారులు ఆలోచించేవారు. కానీ ఇప్పుడు పెట్టుబడుల పరంగా ముందువరుసలో ఉంది. అలాగే సౌరశక్తిలో భారత్ సూపర్ పవర్‌గా మారిందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థే పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ తదితరులు హాజరయ్యారు.

# సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

### మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు
### రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించలేని దుస్థితి
### ఫీజు రియంబర్స్‌మెంట్‌లో పూర్తి వివక్ష
### 14నెలల మీ పాలనలో ఏ వర్గం సంతృప్తిగా లేదు
### ఇదంతా వదిలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు



హైదరాబాద్,ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లించకుండా ఉద్యోగులను మానసిక క్షోభకు గురిచేయడం ఎంతవరకు న్యాయమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణలో 14 నెలల కాంగ్రెస్ పాలన అసంతృప్తిగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, యువత, పెన్షనర్లు, కళాశాలల యాజమాన్యాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, నిర్లక్ష్య ధోరణిపట్ల భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. 14నెలల మీ పాలనలో ఆయా వర్గాలేవీ సంతృప్తిగా లేరనేది నిస్సందేహమని, ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీలను సైతం మీరు ఉద్దేశపూర్వకంగానే నీరుగారుస్తున్నారంటూ ఆయన సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. వాళ్లకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని, ఆఖరుకు ఉద్యోగులకు, పెన్షనర్లకు రొటీన్‌గా అందాల్సిన చెల్లింపులను, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను కూడా చెల్లించకుండా జాప్యం చేస్తూ వారిని తీవ్రమైన మానసిక ఇబ్బందులకు గురిచేయడం దురదృష్టకరమని ఆయన లేఖలో పేర్కొన్నారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పేరుతో ఉద్యోగులు, పెన్షనర్లకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడమనేది ప్రభుత్వ పాలనలో రొటీన్‌గా జరిగే వ్యవహారమన్నారు. కానీ వాటిని కూడా మీరు చెల్లించకపోవడంవల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు రూ. 8,200 కోట్లు బకాయి పడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పట్ల మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ. 11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ. 7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ. 380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు

(మొదటి పేజీ తరువాయి)
ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమకు మద్దతివ్వకుంటే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ తప్పదని బీఆర్ఎస్ ను బీజేపీ హెచ్చరించిందని ఆయన అన్నారు. అమెరికాకు పారిపోయిన ప్రభాకర్ రావు, శ్రవణ్ రావును కేంద్ర ప్రభుత్వం దేశానికి ఎందుకు రప్పించడం లేదని నిలదీశారు. వారికి రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని కోరితే తమ విజ్ఞప్తిని పక్కన పెట్టారని అన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య వారధిగా ఉంటారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని.. బీఆర్ఎస్ నాయకులు ఏ అభ్యర్థికి ఓటు వేయాలని చెబుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపించవద్దని ప్రచారం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడని బీఆర్ఎస్ రాజకీయ పార్టీఏ కాదన్నారు. పోటీకి నిలబడని వారు కాంగ్రెస్‌ను ఎలా ప్రశ్నిస్తారని నిలదీశారు. తమకు పరిపాలించే అవకాశం తక్కువగా వచ్చిందని.. అయినా 55,163 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్ వన్ పోస్టు ఇచ్చామన్నారు. వరంగల్‌కు చెందిన దీప్తికి గ్రూప్ 2 ఉద్యోగం ఇచ్చినట్లు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టారని.. పదేళ్ల పాటు కోచింగ్ సెంటర్ల చుట్టూ తిప్పారని విమర్శించారు. "నేను చెప్పింది నిజమైతేనే మాకు ఓటు వేయండి" అని కోరారు. నిజామాబాద్ రైతులు పంజాబ్ రైతులతో పోటీపడి పంటలు పండిస్తారన్నారు. రైతు రుణమాఫీ చేశామని.. రైతు భరోసా ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పుకు ఇంత వరకు 75 వేల కోట్ల వడ్డీ కట్టామన్నారు. తాను సీఎం అయ్యాక ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీనెల ఒకటో తేదీన జీతం ఇస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ 8 వేల కోట్లు బకాయి పెట్టారని.. రాబోయే రోజుల్లో నెలకు వెయ్యి కోట్ల చొప్పున చెల్లిస్తామని ప్రకటించారు. 'బండి సంజయ్ బడా బీసీ అంటున్నాడు. మీరు పదేళ్ళలో కులగణన ఎందుకు చేయలేదు. మీకోసం లెక్కలు తేల్చి నేను కొట్లాడుతున్నా. బలహీన వర్గాల లెక్కలు తప్పైతే ఆధారాలతో చూపండి. సొల్లు మాటలు వద్దు. గుజరాత్‌లో 29 కులాల ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. మాదిగ ఉప కులాల వర్గీకరణ చేసి చట్టసభల్లో ఆమోదించాం. మోదీ, కృష్ణ మాదిగను కౌగిలించుకున్నాడు కానీ వర్గీకరణ చేయలదన్నారు. జర్నలిస్టుల సమస్యలు పట్టించుకుని పరిష్కరిస్తున్నామని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు అరెస్ట్ కాకుండా అడ్డుకుంటుంది బండి సంజయ్, కిషన్ రెడ్డి. ఈ కార్ రేసులో కేటీఆర్‌ను ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు.మూసీ ప్రక్షాళనకు నిధులు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. పట్టభద్రులు అండగా నిలబడండి.. కేంద్రంతో కొట్లాడి నిధులు తెస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దూరదృష్టి ఉన్న నాయకుడు రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అన్నారు. పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ ధైర్యంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. 9 మాసాల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. బీజేపీ కేంద్ర మంత్రులు కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. పట్టభద్రులు ఆలోచించి ఓట్లు వేయాలని మహేష్ కుమార్ కోరారు.

# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని

అమరావతి ఫిబ్రవరి 24 (జర్నలిస్టు జర్నీ న్యూస్): ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ. 6 వేలురైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం-కిసాన్ నిధులు సోమవారం జమ అయ్యాయి. పీఎం కిసాన్ యోజన కింద 19వ విడత నిధులను ఈరోజు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో భాగంగా రూ. 22 వేల కోట్లకు పైగా నిధులను విడుదల చేశారు. ఈ నిధులతో 9.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. పీఎం కిసాన్ పథకం కింద ఒక్కో విడత రూ. 2 వేల చొప్పున ఏడాదికి మూడు విడతలు మొత్తం రూ. 6 వేలు రైతుల ఖాతాల్లో జమ అవుతాయి.



# ఏపీలో 5, తెలంగాణలో 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు...

,అమరావతి ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో త్వరలో మొత్తం 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. దాంతో, ఏపీలో ఐదు, తెలంగాణలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు నేడు షెడ్యూల్ విడుదలైంది. ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, డి.రామారావు, పి. అశోక్ బాబు, తిరుమలనాయుడు పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం కూడా వచ్చే నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో, ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్చి 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు కూడా మార్చి 20న పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి చేపడతారు. కాగా, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

# రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు

### న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం
### బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు




హైదరాబాద్,ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని అమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు అమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సెన్, అమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, అమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు.2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ. 1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. అమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

# లాసెట్, ఇసెట్ నోటిఫికేషన్ విడుదల

### మార్చి 1 నుంచి లాసెట్, మార్చి 3 నుంచి దరఖాస్తులు

హైదరాబాద్:ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):రాష్ట్రంలో న్యాయ విద్యలో ప్రవేశాలకు నిర్వహించే టిజిలాసెట్, పిజిఎల్‌సెట్, లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజిఇసెట్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలైంది. లాసెట్, ఇసెట్ ప్రవేశ పరీక్షలను ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతుంది. లాసెట్, పిజిఎల్‌సెట్‌కు పరీక్షలకు మార్చి 1 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 15 చివరి తేదీ. జూన్ 6వ తేదీన ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి 2 వరకు మూడేళ్ల ఎల్ఎల్‌బి, సాయంత్రం 4 నుంచి 5.30 వరకు ఐదేళ్ల ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష జరుగనున్నది. అలాగే లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టిజి ఇసెట్ పరీక్షకు మార్చి 3 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 19 వరకు విద్యార్థులు దరఖాస్తులు సమర్పించవచ్చు. మే 12న ఇసెట్ పరీక్ష జరుగనున్నది.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రాణాలకు విలువ లేదు

### ఒక పక్క ప్రమాదం జరిగితే... ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు, కూలీల ప్రాణాలకు విలువ లేదని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు.. ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి, గ్రాడ్యుయేట్స్‌కు గాలం వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమేనని మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్‌నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది, రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతదని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్థనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్‌కు వెళ్లే టైమ్ లేదా అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి, సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెస్క్యూ కోసం 'ర్యాట్ మైనర్స్'

(మొదటి పేజీ తరువాయి)
సొరంగంలో విరిగిన భాగాలు, బురదను బయటకు తీసుకువచ్చేందుకు సహాయక సిబ్బంది ప్రయత్నాలు చేస్తోంది.2023లో ఉత్తరాఖండ్‌లో జరిగిన ప్రమాదంలో మద్రాస్ ఐఐటీ నిపుణుల బృందం 34 మందిని రక్షించింది. అత్యాధునిక టెక్నాలజీని కలిగిన ఆక్వా ఐ, ఫ్లెక్సీ ప్రోబ్ పరికరాలతో మద్రాస్ ఐఐటీ నిపుణులు సహాయక చర్యలు చేపడతారు. విశాఖకు చెందిన నేవీ బృందం కూడా రంగంలోకి దిగింది.మరోవైపు, ఉత్తర కాశీలో సిల్క్ యారా టన్నెల్‌లో చిక్కుకున్న 41 మందిని రక్షించిన స్పెషలిస్టులు ఎస్ఎల్‌బీసీకి చేరుకున్నారు. ఇందులో మొత్తం 12 మంది ఉన్నారు. వీరిని 'ర్యాట్ మైనర్స్' అని పిలుస్తారు. ఇందులో ఆరుగురు ఎస్ఎల్‌బీసీకి చేరుకున్నారు. మరో ఆరుగురు ఢిల్లీ నుండి వస్తున్నారు. 'ర్యాట్ మైనర్' ఖురేషి మాట్లాడుతూ, తాము ఢిల్లీ నుండి వచ్చామని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ తమను పిలిపించాడని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం వివరాలు తమకు పూర్తిగా తెలియవని వెల్లడించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అనుసరించాలని తమకు సూచనలు అందాయని తెలిపారు.

# మా తాండల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన రైతులు



కల్లూరు/ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): మండల పరిధిలో హనుమాతండా, వాచ్యానాయక్ తండా గ్రామ పంచాయతీ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ,సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో రెండు గ్రామాలకు చెందిన రైతులు సబ్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.రైతుల అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ ధాన్యం కొలుగోలు కేంద్రం ఏర్పాటుకు సహకరిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ సాకారంతో రెండు గ్రామ పంచాయతీ లలో దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేస్తారని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ,సబ్ కలెక్టర్ కు ఈ సందర్భంగా రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా శివకుమార్ నాయక్,భానోత్ పంతులు,భానోత్ లాల్ సింగ్ ,గుగులోత్ హనుమ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

### - వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



వరంగల్/ఫిబ్రవరి 24(జర్నలిస్ట్ వార్త): ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరి బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యా కళల్ని వెలికి తియ్యాలి

### -ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ




గణపురం/ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యా కళల్ని వెళ్ళికి తియ్యాలని ప్రిన్సిపాల్ ఎల్ కృష్ణ అన్నారు. సోమవారం గణపురం మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్లో ఘనంగా ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ మడ్ డే కార్యక్రమాని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కళల్ని నైపుణ్యాన్ని వెలికి తీసి వాళ్లలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా వారు నైపుణ్యాన్ని ప్రతిభ పొందుతారన్నారు.ఇలాంటి కృత్యాలు చేయడం వల్ల విద్యార్థుల లో దాగి ఉన్న కలల్ని బయటికి తీయొచ్చుఅన్నారు. పాఠశాలలో అనేక రకాల కార్యక్రమాల్ని నిర్వహించి పిల్లల్లో అద్భుతమైన భవిష్యత్తును కలిగే విధంగా విద్యార్థుల్ని తీర్చి దిద్దడం కోసం రకరకాల ప్రయోగాలతో ,పద్ధతులతో విద్యార్థులకు కలల్ని ప్రయోగాత్మకంగా నేర్పించడం జరుగుతుందని తెలిపారు.నర్సరీ పీపీ1,పీపీ 2 క్లాస్ విద్యార్థులు పూలు ,పండ్లు, ప్రకృతి, జంతువుల బొమ్మలను చిత్రికరించారు,మట్టితో వివిధ రకాల పాత్రలు దేవుడి బొమ్మలను చిత్రికరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉచ్చహంగా పాల్గొని విజవంతం చేశారాని ప్రిన్సిపాల్ పిల్లల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఉమామహేశ్వరాలయం



**గణపురం/ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):** శివ రాత్రి పండగ పురస్కరించుకొని ఉమామహేశ్వరాలయం ముస్తాబాయింది సోమవారం ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ మాట్లాడుతూ రేపు బుధవారం రోజున ఆలయంలో ప్రధానార్చకులు శ్రీ లంకా రాజేశ్వరరావు శర్మ ఉదయము సుప్రభాత సేవతో ప్రారంభమై గణపతి నందీశ్వరుని పూజ తదుపరి ఉమామహేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ పూలు పళ్ళతో అర్చనలు చేస్తారని తెలిపారు. సాయంకాలం 6 గంటలకు విగ్రహ దాతలు పూజారి చంద్రకళ స్వామి దంపతులతో, గ్రామ భక్తుల సామూహిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో రుద్రాభిషేకము ప్రత్యేక అలంకరణ కార్యక్రమం చేస్తారని వివరించారు.ఈ కార్యక్రమానికి భక్తులు హాజరు కావచ్చి తెలిపారు





## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు ఎక్కడ...?

తల్లాడ/ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): నారాయణపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని గ్రామ ప్రజలు బహిరంగా చర్చించుకొంటున్నారు. దానికి నిదర్శనమే సీసీ రోడ్డు పోసి రోడ్డుకు ఇరువైపులా మట్టిని పోయటం మరిచిపోయారన్నారు.ఈ సందర్బంగా వాహనం దారులు మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు తూతూ మంత్రంగా చేపట్టి లక్షల రూపాయల దండుకున్నారే తప్ప రోడ్డు పనులు నాణ్యత పాటించలేదని, దానికి ప్రభుత్వ అధికారులే సహకరించారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సిసి రోడ్డు పనులు అనన్యతలో పాటించేలా చూసి, రోడ్డు కిరువైపులా మట్టిని పొయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ రోడ్లు నిర్మాణ పనులు చేసే ముందు ప్రభుత్వ సంబంధిత అధికారులు జరిగే పనుల వద్ద ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అన్నారు. సిసి రోడ్డు నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పక్కనే ఉన్న సైడ్ డ్రైనేజ్ కాలువల్లో పూడుకపోయినా చెత్తాచెదారని క్లీన్ చేపిస్తూ, రిపేర్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ నాసిరికమే పనులు చేపడుతున్నట్లు గ్రామ ప్రజలు వాహనదారులు ముచ్చటిస్తున్నారు. ఏదేమైనా రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు లేకుండా కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరించాడని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.

## నేటి బాలలదే రేపటి సమాజం







### -ఖమ్మం బిషప్ సగిలి ప్రకాశం

తల్లాడ/ఫిబ్రవరి24/(జర్నలిస్ట్ వార్త): నేటి బాలలదే రేపటి సమాజంమన్ని ఖమ్మం బిషప్ సగిలి ప్రకాశం అన్నారు. సోమవారం తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో క్రీస్తు జ్యోతి కళాశాలలో నేటి బాలలదే రేపటి సమాజం అనే విద్యార్థులకు అవగాహనా చేశారు. రేపటి భవిష్యత్తు కోసం మిరే పునాదులు వేసుకోవాలని సువహించారు.ఐకమత్యం తో ఉంటూ స్నేహభవాని అలవార్చుకోవాలని తెలిపారు.ఏ మతానికి చెందిన గాని హిందువులయితే గీత చదవడం, ముస్లింలు అయితే కురాన్ చదవటం క్రైస్తవులు అయితే బైబిలు చదువుతూ భక్తి భావాలను అలవార్చుకోవాలన్నారు. చదువును ఇష్టపడి చదివితే భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి చేరువవుతారని గుర్తు చేశారు.తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు, లను గౌరవం గా చూసుకొంటూ సమాజం లో మంచిపేరు తెచ్చుకొనవిదంగా సత్ ప్రవర్తన కలిగి జీవణం కొనసాగించాలని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఫాదర్ లు విద్యార్థులను అభినదించారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి 17 పాఠశాల విద్యార్థులు నృత్యం




పోటలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు సగిలి ప్రకాష్ బిషప్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ తోమస్, జ్వన్నిస్, ఫాదర్ ప్రదీప్ రెడ్డి, శ్రీకాంత్, రాజేష్ రవి, జోసెఫ్ జస్టిన్ ,సుధాకర్.తదితరులు పాల్గొన్నారు.





## రిజర్వేషన్ సాధనకు ఉద్యమిస్తూనే ఉంటాం

అడ్డుకోవడం ఎవరి తరం కాదు



### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**హైదారాబాద్/ఫిబ్రవరి 24(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ రిజర్వేషన్ సాధించుకునేంతవరకు ఉద్యమిస్తూనే ఉంటాం, అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. సోమవారం హైదరాబాద్ జేబీఎస్ బస్టాండ్ సమీపంలోని డ్రీమ్ ల్యాండ్ కన్వెన్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మందకృష్ణ మాదిగ తలపెట్టిన కార్యచరణ సంబంధిత వీడియోలను ఎల్ఈడి ద్వారా ప్రచురితం చేశారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సమయం నుంచి ప్రస్తుత సమయం వరకు ఆయన ప్రేరేపించిన ఉద్యమస్ఫూర్తిని ప్రచురించారు. 30 సంవత్సరాల చరిత్రను ఒక్కసారిగా ఎల్ఈడి ద్వారా ప్రచారం చేయడంతో నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఉద్యమ బాటలో పయనించి అసువులు బాసిన ఉద్యమ అమరులకు రెండు నిమిషాల పాటు మౌనం



పాటించారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ రిజర్వేషన్ కోసం 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం ప్రజలతోపాటు ప్రభుత్వాలకు తెలిసిందే అన్నారు. సుప్రీంకోర్టు నేరుగా తీర్పును ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో ప్రజలకు తెలిసిందే అన్నారు. హైదరాబాదులో తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డబ్బులు అనే నినాదంతో కార్యాచరణ చేపట్టినట్లయితే ప్రపంచవ్యాప్తంగా మాదిగల ఉద్యమ పోరు తెలిసిపోతుంది. రికార్డు సృష్టిస్తుందని గమనించిన రాష్ట్ర




ప్రభుత్వం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ప్రవేశపెట్టిన రిజర్వేషన్ మాదిగలకు అన్యాయం తలపెట్టే మాదిరిగా ఉందని వ్యక్తపరిచారు. పద్మశ్రీ పురస్కార అవార్డును పొందిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నేతలంతా ఆయనను గజమాలతో సత్కరించి, మెమొంటో చిత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలలో నుంచి అనుబంధ సంఘాల నేతలు అధిక సంఖ్యలో హాజరైనారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు కంటి పరీక్షలు



**నల్లగొండ/ఫిబ్రవరి24( జర్నలిస్టు వార్త):** మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే), ఆధ్వర్యంలోనే వైద్య బృందం కంటి పరీక్షలు సోమవారం నిర్వహించారు. వీరికి మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రియల్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి త్వరలోనే కంటి అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ బృందం,ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, లింగరాజు, డాక్టర్ ఎన్ శైలజ, డాక్టర్ నితిన్, ఏఎన్ఎం అంజమ్మ,విజయ శ్రీ, హెల్త్ అసిస్టెంట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎర్రబెల్లి



**రాయపర్తి/ఫిబ్రవరి 24(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి తండ్రి కర్ర ఆశీ రెడ్డి,గ్రామ మాజీ ఎంపీటీసీ చిర్ర ఉపేంద్ర కుమారుడు చిర్ర నితిన్ ఇటీవల మరణించి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సోమవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జినుగు అనిమిరెడ్డి,రంగు కుమార్ గౌడ్,పూస మధు,లెథకుల రంగా రెడ్డి,యాదగిరి రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,పులి సోమయ్య,తదితరులు పాల్గొన్నారు

# బిల్లా సుదీర్ రెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ



**రాయపర్తి/ఫిబ్రవరి24 (జర్నలిస్ట్ వార్త):** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి నీ మండల కేంద్రంలో ఆయన నివాసంలో మాల కాలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేరిపోతుల యాకయ్య, ఉబ్బని వెంకటేశం, కమటం వీరస్వామి,గుండమాల వెంకన్న, పాస్టర్ వెంకన్న, ఉబ్బని ఉపస్వామి జేరిపోతుల లచ్చయ్య, కమటం యాకయ్య, ఉబ్బని యాకయ్య, జేరిపోతుల బాబు, ఉబ్బని సంపత్, గుండమాల ఎల్ల స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# నిత్య దీపారాధనకు నూనె అందజేత



గణపురం/ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త): నాగలింగేశ్వర స్వామి కి నిత్య దీపారాధనకు15కేజీల నూనె ను నారగాని కవిత రవీందర్ దంపతులు సోమవారం ఆలయ కమిటీ సభ్యులు రావుల సురేష్ మోటపోతుల రాజన్న గౌడ్ లకి అందించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు చేసి ఆలయ మరియాదాలతో గౌరవించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగలింగేశ్వర స్వామి ఆశిశులు గణపురం మండలంలోని ప్రజలందరికి ఉండాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుధవారం 26వ తారీకు జరగనున్న శివ కళ్యాణం మహొత్సవానికి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.అర్చకులు కొలనుపాక భద్రయ్య, దంపతులకు తీర్థప్రసాదాలు అదజేసీ ఆశీర్వచనం పలికారు.

# 60 లక్షల నష్టం జరిగినా పట్టింపు చేయరేంటి?

## స్థానికంగా అధికారులతో విచారణ జరిపించాలి



- ఇప్పటివరకు చర్యలు తీసుకోవడమే లేదు?
- రోజురోజుకు పునరావృతమౌతున్న అనుమానాలు
- వక్ఫ్ బోర్డు అధికారులు సమగ్ర విచారణ జరిపించాలి
- నేరస్తులపై చర్యలు తీసుకోవాలి




పర్వతగిరి/ఫిబ్రవరి 24(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ దర్గాలో జరిగిన అక్రమాలపై అనేక రకాల అనుమానాలు దారితీస్తున్నాయి. ఒకరంటే మరొకరు నేరస్తులంటూ ప్రచారం చేసుకుంటున్నారు. మొన్నటివరకు దర్గా సూపరింటెండెంట్ అక్రమార్కులలో భావిస్తుడని ప్రచారం జరిగింది. ఇంతలో మరో సంగతి వెలుగులోకి వచ్చింది. జరిగిన ఆదాయ దుర్వినియోగంలో తనకేలాంటి సంబంధం లేదని వక్ఫ్ బోర్డు అధికారులకు ఆయన ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సంవత్సరానికి 30 లక్షల చొప్పున రెండు సంవత్సరాలకు కలిపి 60 లక్షల విలువ గల టెండర్ వేయకుండా దర్గా ఆదాయాన్ని దుర్వినియోగం చేశారు. తలనీలాలు అమ్ముకుని దాదాపు 50 లక్షల ఆదాయాన్ని కాజేసిన వారిపై స్పష్టంగా వక్ఫ్ బోర్డు సీఈఓకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేసినట్లు ఆయన మాట్లాడిన ఆధారాలున్నాయి. గతంలో దర్గా అభివృద్ధిలో భాగంగా ప్రతి సంవత్సరానికి ఒకసారి ఖమ్మం ఇల్లందుకు చెందిన ఓ దాత తన కూతురి జ్ఞాపకార్థం అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించారు. దాదాపుగా ఆయన 8 లక్షల రూపాయల సహాయాన్ని దర్గాకు అందించారు. అలాంటి వ్యక్తి ద్వారా పెద్ద దర్గా టెండర్ దారుడు షబ్బీర్ గ్రిల్స్ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వాలంటూ దాదాపు సంవత్సరం ఆరు నెలల సమయం నుంచి ప్రయత్నం చేస్తున్నారు. ఇంత సమయం వరకు పర్మిషన్ అందకపోవడంతో ఆర్థికంగా సహాయం చేసే దాత, అభివృద్ధికి సహకరించాలంటూ విజ్ఞప్తి చేసే షబ్బీర్ ఇద్దరు నిరాశకు గురయ్యారు. అభివృద్ధి చేయాలంటే సంవత్సరాల తరబడి పర్మిషన్స్ కోసం ఎదురు చూడాలన్న చందంగా అక్రమలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి సైతం ఎదురుచూడాల్సిందేనా అంటూ స్థానికులు వక్ఫ్ బోర్డు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. గత కొద్ది రోజులుగా ప్రచారం అవుతున్న దర్గా ఆదాయ దుర్వినియోగంపై చర్యలు తీసుకోకపోవడంతో అనుమానాలు రోజురోజుకు పునరావృతం అవుతున్నాయి. తరాల నాటి దర్గా ఔన్నత్యం జరుగుతున్న ప్రచారానికి దెబ్బతింటుంది. వారంలో 2 నుంచి 3 రోజులు భక్తులు దర్గాకు అధిక సంఖ్యలో హాజరవుతూ ఉన్నారు. అలాంటివారు ఎంతో భక్తితో అక్కడి వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. అలాంటి చరిత్ర కలిగిన దర్గా పై వస్తున్న ఆరోపణల మేరకు ప్రతి ఒక్కరూ ఆలోచనలో పడ్డారు. దర్గా వద్ద తలనీలాల దుర్వినియోగంలో లక్షల రూపాయల అక్రమంపై పలువురు మాట్లాడుతున్నారు. ఇది ఇలాగే ప్రచారం జరిగితే ఎలాంటి పరిస్థితులు తలెత్తున్నాయో తెలియని పరిస్థితి దర్గా సమీపంలో చోటు చేసుకుంది. ఇప్పటికైనా వక్ఫ్ బోర్డు అధికారులు దర్గాలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి, కారకులైన నేరస్తులపై చర్యలు చేపట్టాలని స్థానికుల కోరుతున్నారు.




# 15వ రోజుకి చేరిన నిరాహార దీక్ష




సత్తుపల్లి/ఫిబ్రవరి 24(జర్నలిస్ట్ వార్త): సింగరేణి సైలో బంకర్ తీసివేయాలి లేదా మాకు పునరావాసం అన్న కల్పించాలని అంబేత్కర్ నగర్ గ్రామస్తులు చేస్తున్న దీక్ష నేటికీ 15రోజులు కావచ్చింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శైలో బంకర్ నుండి వెలువడుతున్న బొగ్గు దుమ్ము వలన అంబేత్కర్ నగర్ కిష్టారం గ్రామము లో ప్రతి ఇంటి లో ఒకరు అనారోగ్యం తో బాధపడుతున్నారఅని కొంతమందికి చనిపోయారన్నారు. పచ్చగా ఉండే మా గ్రామం సింగరేణి శైలొ బంకర్ వల్ల కలుస్యకొరల్లో చిక్కుకుందని ఆవేదన వ్యక్తిత్వం చేశారు. బంకర్ అయిన తీసివేయండి లేదా మా గ్రామం అయిన తరలించందంటూ నిరాహార దీక్ష చేపట్టమని తెలిపారు. ఈ దీక్షకి పలు రాజకీయ పార్టీలు సంఘి భావం తెలిపారు

# జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కు టీయుడబ్ల్యూజే(ఐజేయు) వినతి



**భూపాలపల్లి/ ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులందరికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్ లు మాట్లాడుతూ వార్తల సేకరణ కోసం నిరంతరం తిరుగుతూ, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిరంతరం రోడ్లపై తిరుగుతూ వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు.జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పాలసీ చేయించేందుకు జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించాలని కోరారు. వార్తల సేకరణలో ప్రమాదవశాత్తు జర్నలిస్టులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఈ ప్రమాద భీమా ఎంతగానో ఉపకరిస్తుందన్నారు.
ఈ ప్రమాద భీమా పాలసీని చేయించి, జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ప్రమాద భీమా పత్రాలను అందజేయాలని ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ కు కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 27 నుంచి బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ

- బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలి
- హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

**హనుమకొండ/ఫిబ్రవరి 24(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాలు కనీస ప్రమాణాలు పాటించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏ. వెంకట రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరెట్ మినీకాన్ఫరెన్స్ హాలులో జిల్లా విచారణ కమిటీ, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు ఆశ్రయం పొందుచున్న బాల బాలికలకు వసతి, భోజనం, విద్యా, వైద్యంతో పాటు సరైన వసతులు కల్పించాలని, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోబోయే చర్యల గురించి వివిధ శాఖల టోల్ ఫ్రీ నంబర్లను ప్రవేశపెట్టాలని సూచించారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి5 వరకు జిల్లాలోని ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను అదనపు కలెక్టర్, 7 మంది సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈ లోగా ఆయా సంస్థలు, కొత్తగా ఏర్పాటు చేయబోయే సంస్థలకు వారి కనీస ప్రమాణాలు సంతృప్తికరంగా ఉండాలని, లేనిచో విచారణ కమిటీ ఇచ్చే నివేదిక ప్రాతిపదికపై తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ హెల్త్ ప్రొఫైల్స్ కు సంబంధించిన ఫార్మాట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో రూపొందించి అన్ని సంస్థలు ఒకే విధంగా హెల్త్ ప్రొఫైల్స్ నిర్వహించుటకు సులువుగా ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అందుబాటులో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంబంధిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, బాలల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. డిఐవో డాక్టర్ మహేందర్ మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించి బాలల సంరక్షణ కేంద్రాల బాల బాలికలకు హెల్త్ ప్రొఫైల్ నిర్వహించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సందసాని రాజేంద్ర ప్రసాద్, కజాంపురం దామోదర్, బాలరక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, డెమో వి అశోక్ రెడ్డి, డాక్టర్ ఇక్తేదార్ హమీద్ , శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ బి మాధవి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, సిస్టర్ జెస్సీ సిరియాక్, సోషల్ వర్కర్లు జి సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యు పి విజయ్ కుమార్, బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి నగదు వితరణ





గణపురం/ఫిబ్రవరి24(జర్నలిస్ట్ వార్త):గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సోమవారం గణపురం దూలం సంజన తిరుపతి గౌడ్ దంపతులు సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి కొరకు 10.016 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన కి అందించారు. అనంతరం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ తిరుపతి గౌడ్ సంజన దంపతులకి తీర్థ ప్రసాదాలు ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ బండారు శంకర్ బటిక స్వామి దయ్యాల భద్రయ్య మాదాసు అర్జున్ బూర రాజగోపాల్ మాదాసు మొగిలి పాండవుల భద్రయ్య తదితరులు ఉన్నారు.

# ఊర మాస్ పోలీస్‌గా నాని!

## 'హిట్-3' టీజర్ విడుదల..





నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా హిట్-3 టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. నాని సరసన శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ క్రైమ్ థ్రిల్లర్ మే 1న విడుదల కానుంది. తాజాగా విడుదలైన టీజర్‌లో ఊహించని షాకులు బోలెడిచ్చారు. శ్రీనగర్ నేపథ్యంలో ఈ కథ ఉంటుందని టీజర్ చూస్తే తెలుస్తోంది. అక్కడ జరిగే వరుస హత్యలు.. పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ వాటిని ఎలా ఛేదించాడు అనే కోణంలో ఈ సినిమా ఉండనుంది. ఊర మాస్ పోలీస్ గా నాని భయంకరంగా ఉన్నాడు. రావు రమేశ్ లాంటి ఒకరిద్దరిని తప్ప ఇతర పాత్రధారులను రివీల్ చేయకుండా టీజర్ కట్ చేశారు. మిక్కీ జె మేయర్ బీజీఎం మరో స్థాయిలో ఉంది. మొత్తానికి 'హిట్ 3 ది థర్డ్ కేస్' ఆషామాషీగా ఉండదని మాత్రం అర్థమైపోయింది. ఇంతకుముందు నాని నటించిన 'దసరా' సినిమా కంటే చాలా తక్కువనిపించే స్థాయిలో 'హిట్ 3' విజువల్స్ ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా దర్శకుడు శైలేశ్ కొలను మరోసారి మోస్ట్ వయొలెంట్ కథతో వస్తున్నారు.

# 'హరిహర వీరమల్లు' రెండో పాట మనసులు 'కొల్లగొట్టడం' పక్కా!




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ సంయుక్తంగా తెరకెక్కిస్తోన్న భారీ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, ఒక సాంగ్ రిలీజ్ చేయగా ఈరోజు రెండో పాటను విడుదల చేశారు. 'కొల్లగొట్టినాదిరో' అంటూ సాగే పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. కోర కోర మీసాలతో కొదమ కొదమ అడుగులతో... అంటూ వీరమల్లుని పొగుడుతూ సాగింది ఈ పాట. మంచి మాస్ బీట్ తో సాంగ్ అదిరిపోయింది. ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి అందించిన బాణీలకు చంద్రబోస్ సాహిత్యం అందించారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల ఈ పాటను ఆలపించారు. ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఏ.దయాకర్ రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన కథానాయికగా నిధి అగర్వాల్ నటిస్తున్నారు. పవన్ చారిత్రాత్మక యోధుడిగా నటిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి బాలీవుడ్ స్టార్స్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కాగా, 'హరిహర వీరమల్లు' చిత్రానికి అత్యధిక భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. ఇంకా చిత్రీకరణ మిగిలుండగానే క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారు. దాంతో ఆయన స్థానంలో ఈ చిత్ర నిర్మాత ఏఎం రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. 'హరిహర వీరమల్లు' చిత్రం మార్చి 28న వరల్డ్ వైడ్ గా థియేటర్లలో సందడి చేయనుంది.



# అనుపమ ఫ్యాన్స్ అప్సెట్ లో?

మలయాళ భామ మలయాళ భామ అనుపమ పరమేశ్వరన్ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోవాల్సిన రేంజ్ ఉన్నా కూడా ఆమె ఆ రేంజ్ లో వెళ్లలేకపోయింది. చేస్తున్న సినిమాలు కూడా ఆమె స్థాయికి తగినవి కాదని కూడా ఆమె ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. అనుపమ కెరీర్ స్టార్టింగ్ లోనే మంచి సినిమాలు చేసింది. అంతేకాదు అప్పట్లో కాస్త బొద్దుగా కనిపించిన అమ్మడు ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఐతే స్లిమ్ గా అవ్వాలన్నది తన ఆలోచనో లేదా ఎవరైనా సలహా ఇచ్చారో కానీ అమ్మడు ఎప్పుడైతే స్లిమ్ గా మారిందో ఆమెకు ఛాన్స్ లు కూడా కరువయ్యాయి. ఆశించిన పాత్రలు రాక చేసేది ఏమి లేక వచ్చిన సినిమాలనే చేస్తుంది అనుపమ. తెలుగులో రవితేజ లాంటి స్టార్స్ తో ఛాన్స్ అందుకున్నా లక్ కలిసి రాలేదు. ఇక తమిళ్ లో అమ్మడు యువ హీరోల సరసన నటిస్తుంది. లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో నటించింది అనుపమ. అందులో అనుపమ ఫస్ట్ హాఫ్ వరకు హీరోయిన్ గా కనిపించినా సెకండ్ హాఫ్ అది సపోర్టింగ్ రోల్ లా అనిపిస్తుంది. అనుపమతో పాటు ఈ సినిమాలో నటించిన కయదు లోహర్ స్క్రీన్ ని ఎట్రాక్ట్ చేసింది. అనుపమ ఈ పాత్రలో కనిపించి తన ఖాతాలో ఒక సినిమా పడేలా చేసుకుంది కానీ ఆమె ఫ్యాన్స్ మాత్రం ఆమెను ఇలా చూడాలని అనుకోవట్లేదు. ప్రేమం, అ ఆ సినిమాల్లో అనుపమ రేంజ్ వేరని అంటున్నారు. మళ్లీ తన లుక్ మార్చే విషయం పక్కన పెడితే అనుపమ ఇక మీదట ఎంచుకునే పాత్రల్లో అయినా బెటర్ మెంట్ ఉండాలని కోరుతున్నారు. ఐతే ఎలాంటి అవకాశాలు లేని టైం లో వచ్చిన ఏ ఛాన్స్ అయినా చేయాలని అనిపిస్తుంది. ఐతే అనుపమ తన ఫ్యాన్స్ అందరు తనని క్లాస్ గా ఉండాలని కోరుతుంటే అమ్మడు మాత్రం అసలు వాటిని పట్టించుకోకుండా వచ్చిన పాత్రలను చేస్తుంది. అనుపమ లో ఈ మార్పు ఆమె కెరీర్ కు ప్లస్ అవుతుందో లేదో చూడాలి. డ్రాగన్ సినిమా సక్సెస్ అయినా అనుపమ ఫ్యాన్స్ మాత్రం అప్సెట్ లో ఉన్నారు. మరి ఇక మీదట అయిన అనుపమ తన ఫ్యాన్స్ గురించి కాస్త పట్టించుకుంటే బాగుంటుందని అనిపిస్తుంది.





# మైత్రీతో చేతులు కలిపిన ప్రదీప్!

మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం టాలీవుడ్ లోనే అగ్ర నిర్మాణ సంస్థ గా పేరు సంపాదించుకుంది. మహేష్ బాబు హీరోగా వచ్చిన శ్రీమంతుడు మూవీతో ఇండస్ట్రీకి పరిచయమైన మైత్రీ నిర్మాతలు అతి తక్కువ కాలంలోనే మంచి అభిరుచి ఉందని నిరూపించుకున్నారు. మైత్రీ నుంచి సినిమా వస్తుందంటే అందరి దృష్టి ఆ సినిమాపైనే ఉండే స్థాయికి ఆ నిర్మాణ సంస్థ ఎదిగింది. దాదాపు టాలీవుడ్ లోని అగ్ర హీరోలందరితో సినిమాలు చేసిన మైత్రీ మూవీ మేకర్స్ ఇటీవలే పుష్ప2 తో భారీ బ్లాక్ బస్టర్ ను అందుకుంది. పుష్ప2 తర్వాత మైత్రీ స్థాయి మరింత పెరిగిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ భాషల్లో కూడా మైత్రీ సంస్థ సినిమాలను నిర్మిస్తుంది. ఇందులో భాగంగానే మైత్రీ సంస్థ ఓ బైలింగువల్ సినిమాను ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో మంచి హిట్లు అందుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమా చేయనుందని మొన్నీ మధ్య వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడా విషయాన్ని డ్రాగన్ ప్రమోషన్స్ లో భాగంగా స్వయంగా ప్రదీపే వెల్లడించాడు. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్టు ప్రదీప్ తెలిపాడు. ఇప్పటికే 20 రోజుల షూటింగ్ కూడా పూర్తి చేసుకున్న ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో రూపొందనుంది. ఈ కథ చాలా బాగా వచ్చిందని, త్వరలోనే అఫీషియల్ గా ఈ ప్రాజెక్టు అనౌన్స్ కానుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మైత్రీ ఇప్పటికే తమిళంలో అజిత్ తో గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాను తీస్తుండగా, హిందీలో సన్నీ డియోల్ తో జాత్ ను నిర్మిస్తోంది. పాన్ ఇండియా హీరో, పాన్ ఇండియా డైరెక్టర్ లాగా మైత్రీ మూవీ మేకర్స్ తమ బ్యానర్ ను పాన్ ఇండియా స్థాయిలో నిలబెట్టాలనే ధ్యేయంతోనే ఇలా అన్ని భాషల్లో సినిమాలను చేస్తున్నట్టున్నారు నిర్మాతలు.

# స్వీటీ అనుష్క స్టన్నింగ్ మేకోవర్

స్వీటీ శెట్టి అలియాస్ అనుష్క శెట్టి పరిచయం అవసరం లేదు. అరుంధతి, భాగమతి, బాహుబలి 1, 2 చిత్రాల్లో అద్భుత నటనతో ఆకట్టుకున్న అనుష్కకు బాషతో సంబంధం లేకుండా అన్నిచోట్లా అభిమానులు ఉన్నారు. ఈ బ్యూటీ చివరిగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిఅనే చిత్రంలో నటించింది. ఆ తర్వాత ఘాటి అనే థ్రిల్లర్ చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉంది. ఇటీవలే విడుదలైన ఘాటి గ్లింప్స్ ఆకట్టుకుంది. ఇందులో ఊచ కోత కోసే అందమైన పల్లెటూరి అమ్మాయిగా అనుష్క నటిస్తోంది. అనుష్క గిరిజన యువతిగా నటించింది. శత్రువుల పీకలు కోసేంత ధైర్యవంతురాలైన యువతిగా అనుష్క నటిస్తోందని పోస్టర్లు టీజర్ వెల్లడించాయి. ఘాటి చిత్రంలో మునుపటిలా స్మార్ట్ లుక్ తో కనిపిస్తోంది. అదే రూపంతో ఇప్పుడు అనుష్క ఫోటోషూట్లు ఇంటర్నెట్ లో వైరల్ అవుతున్నాయి. తాజాగా అనుష్క సరికొత్త మేకోవర్ కి సంబంధించిన ఫోటోలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో స్వీటీ శెట్టి ఎంతో సింపుల్ గా కనిపిస్తున్నా యూత్ హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. జేజమ్మ ఎంతో ముచ్చటగా కనిపిస్తోంది. సింపుల్ పంజాబీ దుస్తుల్లో అందమైన ఎక్స్ ప్రెషన్స్, స్మైలీ లుక్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా స్వీటీ ఫేస్ లో నవ్వు, ఆ నుదిటిన తిలకం బొట్టుతో ఎంతో బ్యూటిఫుల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ కొత్త లుక్ యూత్ సామాజిక మాధ్యమాల్లోకి దూసుకెళుతోంది.



# యూసఫ్ గూడలో ముమైత్ ఖాన్ అకాడమీ...



'ఇప్పటికింకా నా వయస్సు నిండా పదహారే' అంటూ ఐటమ్ సాంగ్‌కు స్టెప్పులేసి యువతను ఉర్రూతలూగించిన ముమైత్ ఖాన్ గురించి సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సినిమాల్లో పలు పాత్రల్లో కూడా నటించి టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ముమైత్ ఖాన్ కొంతకాలంగా సినిమాలకు దూరంగా వున్నారు.

చాలా రోజుల తర్వాత ఇప్పుడు మరో రంగంలో అడుగుపెడుతూ ఆమె మీడియా ముందుకు వచ్చారు. వీలైక్ మేకప్ అండ్ హెయిర్ అకాడమి డైరెక్టర్‌గా బ్యూటీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. తాజాగా ఈ సంస్థ హైదరాబాద్ యూసుఫ్ గూడలో తన బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముమైత్ ఖాన్ మాట్లాడుతూ.. బ్యూటీ పరిశ్రమపై మక్కువ ఉన్న వారిని ప్రోత్సహించేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రంగంపై అవగాహన కల్పించడంతో పాటు బ్రైడల్ అండ్ హెయిర్ మేకప్ లో శిక్షణ ఇవ్వబోతున్నామని, విద్యార్థులను ప్రపంచ స్థాయిలో ట్రైయిన్డ్ స్పెషలిస్టులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముమైత్ ఖాన్ తెలిపారు. తమ సంస్థ బ్రైడల్, మేకప్, హెయిర్ స్టైలింగ్‌తో పాటు కాస్మోటాలజీ, స్కిన్ కేర్, వెల్‌నెస్‌లో నైపుణ్యం పెంచేందుకు కృషి చేయబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ కో ఫౌండర్ కెయిత్ జావెద్, ఆర్టిస్టులు జ్యోతి, అక్సా ఖాన్, సింగర్ రోల్ రైడా, డాన్స్ మాస్టర్ జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.